

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 15 ఆగష్టు 2025

పేజీలు 8




# ఒంటిమిట్టలో ఎగిరిన పసుపు జెండా

**భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థి విజయం**

**అంబరాన్ని అంటిన సంబరాలు**

-సమిష్టి విజయంగా కొనియాడిన మంత్రి, -ఒంటిమిట్ట ప్రజల రుణం తీర్చుకుంటాం,,

- కోదండ రాముని సన్నిధిని అభివృద్ధి చేసి ప్రజలకు కానుకగా ఇస్తాం,,

-కూటమిపాలనకు ఈ విజయం నిదర్శనం,,, -ఒంటిమిట్ట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం,,

-ప్రజా సంక్షేమ పాలనే తమ విజయానికి మూలం -ప్రతి నాయకునికి కార్యకర్తకు ధన్యవాదాలు

-టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

2లో

30 ఏళ్ల కల, ఆ మండలాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినా, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా గుర్తించినా, లోక కళ్యాణాన్ని ఇక్కడ జరిపించినా ఇక్కడ మాత్రం తెలుగుదేశానికి విజయం దక్కలేదు. అయితే మరోసారి ఆ మండల ప్రజలకు తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి గుర్తించిన పార్టీకి ఓటు వేసి గెలిపించే అవకాశం రావడంతో ఈసారి మాత్రం ఎటువంటి తప్పు లేకుండా అభివృద్ధికి ఓటేశారు. అందుకే మంచి మెజార్టీతో టిడిపి అభ్యర్థిని గెలిపించారు. కోదండ రామయ్య సన్నిధిలో అభివృద్ధి మంత్రానికి ముందడుగు వేశారు.







## పంద్రాగస్టు జెండా పండుగకు సర్వం సిద్ధం

**-ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా అధికారులు**

**-పరేడ్ గ్రౌండ్‌లో జెండాను ఆవిష్కరించనున్న మంత్రి మండిపల్లి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా యువజన క్రీడలశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై

మిగతా 2లో




## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక ప్రతిమలతో పర్యావరణానికి ముప్పు

**- శనగపిండి గంజి (బంక), సిమెంట్ పేపర్ విగ్రహాలే శ్రేయస్కరం**

**- వేంపల్లి పంచాయతీ,బండకాడపల్లి విగ్రహాలకు భలే గిరాకీ**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్లాస్టర్అఫ్ పారిస్,కెమికల్ కలర్స్ తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది.అందుకనే పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,వేంపల్లె పంచాయతీ,బండకాడపల్లె గ్రామంలో వినాయక విగ్రహాలను తయారు చేస్తారు.ఈ సందర్భంగా గురువారం విగ్రహ తయారీదారులు సి.అమర నారాయణ, సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఇవి తక్కువ బరువుతో ఉంటాయి, శనగపిండి గంజి (బంక),సిమెంట్ పేపర్ తదితరాలను కలుపుతామన్నారు.దీనిని వివిధ వినాయక ఆకృతులతో ఉన్న అచ్చులతో వేసి విగ్రహాలను తయారు చేస్తారు.వీటికి వాటర్ కలర్స్ అన్ని

మిగతా 2లో



# స్త్రీ శక్తి పేరిట ఉచిత బస్సు ప్రారంభోత్సవ వేడుకలు

## -టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి

**రైల్వే కోదూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోదూరు పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మహిళల ఉచిత బస్ పథకం ప్రారంభోత్సవ వేడుకలను ముక్కా రూపానంద రెడ్డి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర నుంచి మహిళల ఉచిత బస్ పథకం టీడీపీ పార్టీ ఇంచార్జీ , కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా ఈ వేడుకలకు నియోజకవర్గ ఐదు మండలాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులుతో పాటు కార్యకర్తలు అభిమానులు ప్రింట్ అండ్ ఎలక్ట్రిక్ మీడియా వారు హాజరై జయప్రదం చేయాలని టిడిపి ఇంచార్జీ ముక్కారూపానంద రెడ్డి తెలియజేస్తున్నారు.



# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చికెన్ మటన్ దుకాణాలు అమ్మరాదు



**రైల్వేకోదూరు మేజర్ న్యూస్:** రైల్వేకోదూరు పట్టణంలోని చికెన్, మటన్ దుకాణదారులు మాంసాహార హెూటళ్ల యజమానులకు పంచాయతీ ఈవో ప్రసాదావు, శానిటజరీ ఇన్స్పెక్టర్ శివశంకర్ రాజు హెచ్చరిక జారీ చేశారు. రేపు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సూచనల మేరకు జంతు వధ, మాంసం అమ్మకం పూర్తిగా నిషేధిమని, ఈ నిబంధనలు పాటించని వారిపై రూ.5000 జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో తెలియజేశారు.

# నేడు అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం



**రైల్వేకోదూరు మేజర్ న్యూస్:** రైల్వేకోదూరు మండలం స్థానిక పాత బజార్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో శ్రావణమాసం 4వ శుక్రవారం సందర్భంగా మన కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు సాయంత్రం 7:00గంటలకు కుంకుమార్చన కార్యక్రమం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో జరుగును. కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి ముందుగా వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాకచర్ల అనురాధ. మహిళా మండలి అధ్యక్షురాలు అన్నారు.

# పంద్రాగస్టు జెండా పండుగకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు.



**స్వాతంత్ర దినోత్సవ వేడుకల వివరాలు**

శుక్రవారం ఉదయం 8:50 గంటలకు అన్నమయ్య జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాక, పరేడ్ ద్వారా జనరల్ సెల్యూట్ ప్రదర్శన, అనంతరం 8:55 – కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆగమనం, పరేడ్ ద్వారా జనరల్ సెల్యూట్ ప్రదర్శన ఉంటుంది. 8:58 – ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగమనం. 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ,9:05 – ముఖ్య అతిధి చే పరేడ్ సందర్శన, 9:15 మంత్రి సందేశం ఉంటుంది. 9:45 పోలీసుల కవాతు కవాతు, 9:50 స్వాతంత్ర్య సమరయోధుల సన్మాన కార్యక్రమం, 9:55–డాగ్‌షో, 10:00 – వివిధ ప్రభుత్వ శకటముల ప్రదర్శన, 10:30 అగ్నిమాపక శాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు, అగ్నిమాపక శాఖ ప్రదర్శన. 11–00 సాంస్కృతిక కార్యక్రమం, ఎన్.సి.సి మరియు స్కౌట్స్‌లో పాల్గొనే వారి ఫోటో షూట్,11:10 – ఉద్యోగులకు ఉత్తమ సేవా సర్టిఫికెట్ల ప్రదానం, 11:55 – ముఖ్య అతిధి వివిధ శాఖల స్టాళ్లు సందర్శన, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ. 12:05 గంటలకు జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు. ఈ వేడుకలలో జిల్లా నందలి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# ప్లాస్టర్ అఫ్ పారిస్ వినాయక ప్రతిమలతో పర్యావరణానికి ముప్పు



(మొదటి పేజీ తరువాయి)సుందరంగా తీర్చిదిద్దుతారు. ఇది పర్యావరణానికి హాని కలిగించవు,నిమజ్జనం కోసం నీళ్లలో వేసిన అరగంటకే కరిగిపోతాయి. చెరువుల్లో కూడా చెత్తాచెదారం లేకుండాపోతుంది. ఈ విగ్రహాలకు అవసరమైన ముడి సరుకును స్థానికంగాను. తమిళనాడులోని కాంచీపురం నుంచి తీసుకొస్తారు. ఇక్కడ విగ్రహాలకు రంగులద్దుతున్న యువకులు రెండు అడుగుల నుంచి 15 అడుగుల ఎత్తయిన విగ్రహాలను తయారు చేస్తారు. ఇలా మూడు కుటుంబాలవారు దశాబ్దకాలంగా వినాయక విగ్రహాల తయారీని కుటీర పరిశ్రమగా మార్చుకుని ఉపాధి పొందుతున్నారు. ఏడాది పోడువునా వినాయ విగ్రహాలను తయారు చేస్తుండటంతో సుమారు 300 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మొత్తమ్మీద 1000 పెద్దవిగ్రహాలు (5 నుంచి 10 అడుగుల ఎత్తు) తయారవుతున్నాయి. వీటితో పాటు చిన్న విగ్రహాలనూ తయారు చేస్తున్నారు. చిన్నవాటిని పరిసర ప్రాంతాల ప్రజలు ఇక్కడికే వచ్చి కొంటున్నారు. పెద్ద విగ్రహాలను జిల్లాలోని ఇతర ప్రాంతాలతోపాటు కర్ణాటక,చిత్తూరు,అనంతపురం,కడప జిల్లాలోని వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు తీసుకెళుంటారు. ప్రభుత్వం,అధికారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు బదులు మట్టి బొమ్మలను,సిమెంట్ పేపరుతో తయారు చేసే బొమ్మలను వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అతి తక్కువ ధరలకే అనేక రూపాలలో రూపొందించిన వినాయక విగ్రహాలు ఇక్కడ లభిస్తాయని వారు తెలిపారు.



**పర్యావరణానికి హాని కలిగించవు**

బండకాడపల్లెలో తయారు చేసే విగ్రహాలు పర్యావరణా నికి హాని కలిగించవు. కేవలం సిమెంట్ పేపర్లతో తయారు. చేసి,అచ్చులతో విగ్రహాలను తయారు చేస్తారు. వాటర్ పెయింట్స్ రంగులద్దడం వల్ల నీళ్లలో వేసిన అరగంటకే కరిగిపోతాయి. చెరువుల్లో పర్యావరణానికి హాని కలిగించవు. మాదగ్గరికి హెూల్ సేల్ వ్యాపారులు కూడా వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. కావున ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు స్వస్తి చెప్పి మట్టి వినాయకుడు,సిమెంట్ పేపరుతో తయారు చేసే వినాయక బొమ్మలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములమవుదామని వారు పిలుపునిచ్చారు.

# ఒంటిమిట్టలో ఎగిరిన పసుపు జెండా,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**



ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట కు ఆధ్యాత్మికంగా ఎంత ప్రాధాన్యత ఉంటుందో రాజకీయంగాను అంతే ప్రాధాన్యత ఉంటుంది. అయితే ఎంత అభివృద్ధిచేసిన ఈ ప్రాంతంలో మాత్రం టిడిపికి విజయం మాత్రం దక్కలేదు. అయితే ఈసారి మాత్రం ఒంటిమిట్ట ప్రజలు అభివృద్ధికి ఓటు వేసి జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజీనామాతో ఏర్పడిన జడ్పిటిసి ఉపయోగి ఎన్నికల్లో అభ్యర్థి దగ్గర నుండి ప్రచారంతోపాటు, పోలింగ్ తో సహా ఇరు పార్టీలో హెూరాహెూరీగా పోరాడాయి. అయితే పక్కా ప్రణాళికతో కార్యకర్తలను నాయకులను ఏకతాటిపై తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ సూచనలతో వైసీపీకి తీటుగా టిడిపి పోల్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు ఎక్కడ పొరపాటు లేకుండా వ్యవహరించడంతో దాదాపు 6200 పై చిలుకు ఓట్లతో టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి వైసీపీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి పై ఘన విజయం సాధించారు.

**రామయ్య సన్నిధిలో మండిపల్లి,చమర్తి**

దాదాపు 15 రోజులుగా నిరంతరం కష్టపడుతూ గెలుపే ధ్యేయంగా పనిచేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు గెలిచిన జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి తో పాటు ఇతర నాయకులను కార్యకర్తలను వెంటబెట్టుకొని నేరుగా కోదండరాముని చెంతకు చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట పట్టణంలో నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఒంటిమిట్ట ప్రజల విజయమని, అభివృద్ధికి ఓటు వేస్తే భవిష్యత్తు ఎంత బాగుంటుందో చేసి చూపిస్తామని, గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైసీపీ పార్టీ ఒంటిమిట్టకు చేసింది శూన్యమని, అయితే ప్రతి ఎన్నికల్లోను దాడులకు బెదిరింపులకు దిగుతూ వైసిపి పార్టీ విజయం సాధించేదని, అయితే నేడు ఒంటిమిట్ట ప్రజలు ఇచ్చిన విజయం



చూస్తుంటే ప్రజలకు కావాల్సింది దౌర్జన్యం కాదు అభివృద్ధి అని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరు ఓటరుకు, పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు, కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఒంటిమిట్ట విజయం చంద్రబాబుకు లోకేష్ కు కానుకగా అందిస్తున్నామని, భవిష్యత్తులో ఒంటిమిట్టను గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా మారుస్తామని వారు తెలియజేశారు.

**ఒంటిమిట్ట విజయంలో కీలక వ్యక్తులు,,**

తెలుగుదేశానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో కొందరి పాత్ర ఎంతో కీలకంగా మారింది. ముఖ్యంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు ప్రచారంలో అలుపెరగని పోరాటం చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మంత్రి మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అనురాధ, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్లు రవినాయుడు, కేకే చౌదరి, మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, మండల అధ్యక్షులతో పాటు అనేకమంది తెలుగుదేశం విజయం కోసం నిరంతరం పనిచేశారు. రాత్రనకా పగలనకా ఒంటిమిట్టలోని ఉండి విజయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని వైసీపీని ఓడించేందుకు చేసిన కృషి ఫలించడంలో ఒక్కరి పాత్ర ఉందనేది అక్షరసత్యం. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తోడవడంతో 30ఏళ్లుగా ఎగరని తెలుగుదేశం జెండా ఒంటిమిట్టలో ఎగిరింది అనేది ముమ్మాటికి సత్యం. మరి ఈ విజయం పట్ల నాయకులు కార్యకర్తల తో పాటు ప్రజలు కూడా వ్యక్తం చేస్తున్నారు.





## ఉత్తమ ప్రశంసా పత్రానికి మదనపల్లె హౌసింగ్ డిఈ ఎంపిక

### - నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోనున్న దీన్ దయాల్ రాజు



**మదనపల్లె,మేజర్ న్యూస్:** మదనపల్లి హౌసింగ్ డీఈ దీన దయాల్ రాజు ఉత్తమ ప్రశంసా పత్రానికి ఎంపికయ్యారు. ఈ మేరకు రాయచోటి జిల్లా కార్యాలయం నుండి ఉత్తమ ప్రశంసా పత్రంకు ఎంపికైనట్లు సమాచారం అందింది. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నుండి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని దీన దయాల్ రాజు అందుకోనున్నారు.తన ఉద్యోగరీత్యా హౌసింగ్ లబ్ధిదారులకు నిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి రావాల్సిన బిల్లులు మంజూరు,పెండింగులో ఉన్న బిల్లులు మంజూరు,అర్హుల ఎంపిక జాబితా,హౌసింగ్ టార్గెటును సకాలంలో పూర్తి చేసినందుకుగాను ఉత్తమ డిఈగా ప్రభుత్వం ఎంపిక చేసింది.ఉదయం రాయచోటిలో జిల్లా కలెక్టర్,హౌసింగ్ పీడీ నుండి దీన దయాల్ రాజు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నారు.

## బెంగళూరులో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన దండు శేఖర్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర మేధావుల సంఘం వైసీపీ ప్రధాన కార్యదర్శి,మదనపల్లి నియోజకవర్గ యువనాయకులు దండు శేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.గురువారం బెంగళూరులోని జక్కూర్ విమానాశ్రయం నుండి అనంతపురంలో జరిగిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడి వివాహానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి బయలుదేరారు.ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ వద్ద మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని దండు శేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.వీరిద్దరూ కొంతసేపు రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు.ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా పార్టీని బలోపేతం చేయాలని దండు శేఖర్ రెడ్డికి మాజీ సీఎం సూచించారు.రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుపైన చర్చించారు.త్వరలోనే మిథున్ రెడ్డి బెయిలుపై జైలు నుండి బయటకు వస్తారని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారని తెలిపారు.

## మదనపల్లెలో విరగబూసిన బ్రహ్మకమలాలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విరగబూసిన బ్రహ్మకమలాలు మదనపల్లె పట్టణంలో పలువురిని ఆకర్షింపచేస్తున్నాయి.పట్టణంలోని గాంధీపురంలో నివాసముండే దేగాని గోపాల్,అనిత దంపతుల ఇంటిలో బ్రహ్మకమలం విరగబూసింది.సాధారణంగా సంవత్సరానికి రెండో,మూడు వికసించే ఈ బ్రహ్మ కమలం పువ్వులు ఈ ఏకంగా 40 పూలుకుపైగా విసించి ఆశ్చర్యానికి గురిచేశాయి.ఈ సంవత్సరం 40 పూలు వికసించడం ఎంతో సంతోషంగా ఉందని అనిత తెలిపారు.బ్రహ్మ కమలం మొక్కను మూడేళ్ల క్రితం అనంతపురంలోని తన చెల్లెలు సునీత ఇంటి నుంచి తెచ్చామన్నారు.సాధారణంగా ఈ పువ్వులు ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు వికసిస్తాయన్నారు.బుధవారం రాత్రి చెట్టంతా పూలు వికసించి ఎంతో ఆకర్షణగా ఉండడంతో పెద్దఎత్తున స్థానిక ప్రజలు, ఇరుగు పొరుగువారు వచ్చి వాటిని వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రైల్వేకోడూరులో పలు నూతన గృహప్రవేశ మహోత్సవాలలో పాల్గొన్న బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** గురువారం రైల్వేకోడూరు పట్టణం లక్ష్మీనగర్ లో మద్దిన దశరథ నాయుడు భువనేశ్వరి, అదేవిధంగా రఘురామయ్య నగర్లో ఎలిశెట్టి మహేష్ , అరుణ నూతన గృహప్రవేశ మహోత్సవాలకు విచ్చేసి అక్కడ ఏర్పాటు చేసిన సత్యనారాయణ వ్రతంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అలాగే నూతన గృహప్రవేశం చేస్తున్న వారిని వారి కుటుంబసభ్యులను శాలువాలతో సత్కరించి ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## మక్కా హైస్కూల్ నుండి తిరంగా యాత్ర ర్యాలీ బిజెపి మండలాధ్యక్షుడు ముక్కా రూపేష్ రెడ్డి




**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్:** ఓబుళవారిపల్లి మండలం కొర్లకుంట క్రాస్ నందు ఉన్న మక్కా హైస్కూల్ నుండి తిరంగా యాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొనవారు ముక్క రూపేష్ రెడ్డి,చెంగల్ రెడ్డి,రామసుబ్బారెడ్డి,సుబ్బరమణ్యం,సిద్ధారెడ్డి, నరసింహ, మక్కా స్కూల్ ప్రిన్సిపాల్ శివయ్య,ఉపాధ్యాలు పాల్గొన్నారు,ఈ యాత్ర లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సహకరించిన మక్కా హైస్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్ కి ప్రతేక ధన్యవాదములు తెలపడం జరిగింది అని ఓబులవారిపల్లె బిజెపి మండలాధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థినీలకు స్కాలర్షిప్ అందజేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ లోకేష్



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలకు కెనరా విద్యా జ్యోతి పథకం కింద కెనరా బ్యాంక్ తరపున మేనేజర్ దేవరింటి లోకేష్ తమ సిబ్బందితో అయ్యప్ప రెడ్డి కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినిలకు స్కాలర్షిప్ అందజేశారు.ఇలా ఆరు మంది జిల్లా పరిషత్ హై స్కూల్ ఎస్సీ ఎస్టీ విద్యార్థినీలకు 24 వేల రూపాయలను అందజేశారు. కెనరా బ్యాంక్ పీలేరు బ్రాంచ్ సీనియర్ మేనేజర్ దేవరింటి లోకేష్ మాట్లాడుతూ పేదలైన ఎస్సీ ఎస్టీ విద్యార్థినులకు విద్యా జ్యోతి పథకం విద్యార్థినీలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థినీలు చదువులో రాణించాలని విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వారి భవిష్యత్తు తరగతి గది నుండి మొదలవుతుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం వీ రేణుక, వై విజయ కుమారి, వసంత కుమారి, ఇంద్రాణి, సుబ్రమణి కుమారి, లోకనాథ్ రెడ్డి, విద్యార్థులు మరియు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కస్తూరి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని చిట్వేల్ గ్రామపంచాయతీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి కుమారుని వివాహము రాజంపేట పట్టణంలోని అశోక్ గార్డెన్స్ నందు జరిగిన వివాహమునకు హాజరై సాయి నిఖిలేష్ రెడ్డి - ఆశ్రిత అను నూతన వధూవరులను మరియు రైల్వే కోడూరు మండలంలోని అబ్బినాయుడు పల్లి చీర్ల ధనయ్య నాయుడు కుమార్తె వివాహము రాజంపేట పట్టణంలోని ఎన్ కే ఎన్ కళ్యాణ మండపం నందు జరిగిన వివాహమునకు హాజరై భార్గవి - స్వర్ణ నరేష్ నూతన వధూవరును, చిట్వేలి మండలంలోని కస్తూరివారిపల్లి బాలు నాగేశ్వర నాయుడు కుమార్తె వివాహము చిట్వేలి పట్టణంలోని వీరభద్ర స్వామి దేవాలయం నందు జరిగిన వివాహమును హాజరై సురేఖ - శివకుమార్ అను నూతన వధూవరులను, చిట్వేలి మండలంలోని వెంకట్రాజుపల్లి కీ"శే"కనుపర్తి వెంకటయ్య కుమారుని వివాహము లక్ష్మీపురం లోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ కళ్యాణ మండపం నందు జరిగిన వివాహమునకు హాజరై లిమహేశ్వర - మహాలక్ష్మిలి అను నూతన వధూవరులను, అదేవిధంగా చిట్వేలి మండలం జెట్టి వారి పల్లి గ్రామంలోని సీతారాముల కళ్యాణ మండపం నందు జరిగిన వివాహమునకు హాజరై జయ ప్రసన్న కుమార్ %-% శివ ప్రసన్న అను నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , మాజీ ఎంపీటీసీ కట్టా లోకేష్, చాకిరేవు కోన నీటి సంఘం అధ్యక్షులు మద్దిన సుబ్బ రాఘవులు నాయుడు, యువ నాయకులు ఏదోటి సత్యనారాయణ, దళిత నాయకులు అద్భుత్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.







# పెద్దమండ్యానికి విచ్చేసిన తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్

### జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం – పిఏ నాగార్జున కుటుంబ సభ్యులకు పరామర్శ





**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్ గురువారం పెద్దమండ్యం మండలానికి విచ్చేశారు.తన రాజకీయ వ్యక్తిగత సహాయకుడు నాగార్జున తండ్రి తిమ్మయ్య ఈనెల నాలుగో తేదీన మృతి చెందారు.ఈ నేపథ్యంలో వడ్డిపల్లెలోని వారి నివాసానికి వెళ్లి నాగార్జున కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం తిమ్మయ్య సమాధి వద్దకు వెళ్లి నివాళులర్పించారు.అంతకు ముందు పెద్దమండ్యం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేకి పూలమాలలు,శాలువాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఆయనను కలవడానికి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తరలి రావడం విశేషం.ఇందులో భాగంగా అందరినీ ఆప్యాయంగా పలకరించి,వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీలోని తన నివాసానికి చేరుకున్నారు.అక్కడకి ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలుచేరుకొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు తనపై చూపుతున్న అభిమానాన్ని జీవితాంతం గుర్తించుకుంటానన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో



పయనిస్తోందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిసాధిస్తోందనికొనియాడారు.పార్టీ అధిష్టానం ఆదేశాలకు అందరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు.అదేవిధంగా తన కుమారుడు వివాహానికి సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలపడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు.సీఎం చంద్రబాబుతో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్,పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు మనోహర్ నాయక్,తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు టి.సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ నటరాజ నాయక్,బిక్కా మధుకర్ యాదవ్,బోడెం భాను యాదవ్,సయ్యద్ షా వలి,మైసూర్ శ్రీనివాస్ యాదవ్,చక్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలచెరువులో హర్ ఘర్ తిరంగా..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో గురు వారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతబట్టిమూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ వచ్చి మానవ హారం పాటించారు.ఈ కార్యక్రమంలో ఏవోపి ఆర్డిమోహన ప్రతాప్, ఎన్ఎస్ఎస్ అధికారి వి.శివరామయ్య, అధ్యాపకులు పి.నోములమ్మ,అమరావతి, నాగమోహన్, కె.రేష్మ,వి.కళావతి, క్రిష్ణప్ప,సి. జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తంబళ్లపల్లెలో పులివెందుల గెలుపు పై సంబరాలు...

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** కడప జిల్లా మాజీ ముఖ్యమంత్రి జగన్ పురిటిగడ్డ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి రికార్డు విజయం సాధించడం పై తంబళ్లపల్లె టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. గురువారం ఉదయం క్రాస్ రోడ్, పాత బస్టాండ్ లో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకంచేశారు.పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని భవిష్యత్తులో వైకాపాకు శృంగభంగం తప్పదని ఆ పార్టీ పతనానికి పులివెందుల లో



వైకాపా అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకపోవడమే నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని అభివృద్ధి మంత్రంతో రాష్ట్రం తో పాటు తంబళ్లపల్లెలో టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సారథ్యంలో విజయ ఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ రెడ్డి, పురుషోత్తం, వీరాంజనేయులు, కాలా నారాయణ, దండువారిపల్లి రమణ,జగదీష్, మాదారపు రాజశేఖర్, శీను, రామ్మోహన్ రెడ్డి, సోమశేఖర్, నరేంద్ర, రామచంద్ర, రామచంద్రారెడ్డి, గంగుల్ రెడ్డి, నిజాముద్దీన్, పీర్ల మాబు,దళిత నాయకుడు రెడ్డప్ప,ఎం సిద్దారెడ్డి, శంకర్ రెడ్డి ,రెడ్డిశేఖర్, సురేష్ రెడ్డి , చిన్న రెడ్డి, గోపాలకృష్ణ , మంజునాథ్, అశోక్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా జాతీయ జెండాలు, బ్యాడ్జిలు పంపిణీ

### స్వాతంత్ర్య దినోత్సవంకు యేసువారిపల్లి యువకుల మహత్తర కృషి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని యేసువారిపల్లికు చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మండ్యం సుబ్రహ్మణ్యం, యేసు శివ,యేసు దామోదరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాలు, బ్యాడ్జిలు, పుస్తకాలు పంచుతూ సేవా కార్యక్రమాలతో కొత్త ఉత్సాహాన్ని నింపారు కొందరు యువకులు తమ స్వగ్రామానికి మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద విద్యార్థులకు సహాయం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.గత ఐదు సంవత్సరాలుగా, ఈ యువకులు ప్రతి ఆగస్టు 15న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని అందిస్తున్నారు. పేదరికం నుంచి వచ్చిన తాము, తమ ఊరి రుణం కొంతైనా తీర్చుకోవాలనే తపనతో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వారు తెలిపారు.ఈ సంవత్సరం సోంపాళ్యం,కోనేటివారిపల్లి,రామాకులపల్లి, దాశెట్టివారి పల్లి, మరియు యేసువారిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలోని వందలాది మంది పిల్లలకు ఒక్కొక్కరికి సుమారు రూ. 500 విలువైన 15 రకాల వస్తువులను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం లక్షరూపాయలు ఖర్చు చేసేలా ఈ ముగ్గురు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ప్రణాళిక సిద్ధంచేసుకున్నారు.పిల్లలకుఅవసరమైన నోట్‌బుక్స్, పాడ్స్,ఎక్కాలపుస్తకాలు, డ్రాయింగ్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, మరియు జాతీయ జెండాలు



వంటి విద్యా సామాగ్రిని అందించడం ద్వారా వారిలో విద్యా స్ఫూర్తిని నింపారు. ఈ యువకుల సేవ మనందరికీ ఆదర్శనీయం. సమాజానికి ఏదైనా చేయాలనే వారి తపన, పేద విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తుఇవ్వాలనేవారి ఆశయం ప్రశంసనీయం.ఈ యువకులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు చేస్తున్న గొప్ప సేవను ఉపాధ్యాయులు, మరియు అధికారులు, గ్రామస్తులు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.

## వాసవి క్లబ్,వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమృత కలశం




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం స్థానిక శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిబాలాలయంలో ప్రతి నెల దాతల సహాయముతో జరుపుకునేటటువంటి అమృత కలశం కార్యక్రమం నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమమునకు ఈరోజు దాతలుగా వాసవియన్ నేతిమనోహర్ పుట్టినరోజు శుభ సందర్భంగా ముందుకు వచ్చారు.వారికి మనందరి తరపున ధన్యవాదాలు తెలుపుకొంటున్నాము.ఈ కార్యక్రమంకు హాజరై విజయవంతం చేసినటువంటి వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ అన్నమాచార్య అకాడమీ హైస్కూల్‌లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి చిన్న పిల్లలకు వారి తల్లిదండ్రులు శ్రీ కృష్ణుడు గోపిక వేశాధారణలో పాఠశాలకు తీసుకువచ్చారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని పాఠశాల కారస్పాండెంట్ సమ్మెటశివ ప్రసాద్, డైరెక్టర్ మాడపూరి హేమలత పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించారు.ఈసందర్బంగా పిల్లలకు పాటలు, నృత్యాలు మరియు ఉట్టి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సమ్మెట ఉమా మహేష్ ప్రధానోపాధ్యాయులు బాల ఆంజనేయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ

### మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండల కేంద్రంలోని ఎంజీ రోడ్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసండబ్ల్యూహెచ్ఆర్ సి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ సాహెబ్ షేక్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ బేగం వారి నేతృత్వంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు.పిల్లల చదువుకు అంతరాయం కలగకుండా పాఠశాలబ్రేక్‌సమయంలోనేకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందంగా పాఠ్య సామగ్రిని స్వీకరించారు.అనంతరం సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ విద్యా సమాజానికి వెలుగునిచ్చే దీపం.ప్రతీ చిన్నారి తన చదువు కొనసాగించడానికి కావలసిన సహాయం అందించటం మనందరి కర్తవ్యం అని తెలిపారు.డబ్ల్యూ హెచ్ ఆర్ సి అధ్యక్షులుమస్తాన్‌సాహెబ్‌షేక్‌పిల్లలభవిష్యత్తుకోసంఈ తరహా కార్యక్రమాలు కొనసాగిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, డబ్ల్యూ హెచ్ ఆర్ సి సభ్యులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల స్థాయి పెంపుపై దృష్టి సారిస్తాం



## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోభూగర్భజలాలపరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. గురువారం అమరావతి నుంచి భూగర్భ జలాల పరిణామాల స్థాయిపై జిల్లాకలెక్టర్లు,జాయింట్కలెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, జల వనరుల సిబ్బంది తదితరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్చామకూరి,ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణయ్య, కంచాల చెరువు కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, శెట్టిపల్లి పెద్ద చెరువు చైర్మన్ రవీంద్రారెడ్డి సాగునీటి వినియోగదారుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలోని మూడు మండలాల్లో భూగర్భ జల పరిణామాలు 20 శాతం కన్నా తక్కువగా ఉన్నాయని, భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. రాజంపేట డివిజన్ లో అధిక వర్షపాతం నమోదు కావడం, అలాగే తిరుమలలో కురిసిన వర్షం ఈ ప్రాంతాలకు చేరుకోవడం వల్ల భూగర్భ జల పరిణామాల స్థాయి బాగుందన్నారు. మదనపల్లి డివిజన్ లో భూగర్భ జలాల స్థితి యావరేజ్ స్థాయిలో వుందని కలెక్టర్ వివరించారు. రాయచోటి డివిజన్ లో కూడ భూగర్భ జలాల స్థాయి తక్కువగా ఉందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో వర్షపాతం లోటు 60 శాతం వరకు ఉండడంతో పాటు జిల్లాలో అధికభాగం రాతి భూములు ఉండటం, భూభాగం స్లోప్గా ఉండడం వల్ల వర్షపు నీరు పల్లపు ప్రాంతాలకు చేరిపోతుండటం వల్ల భూగర్భ జలాల నిల్వలు తగ్గుతున్నట్లు కలెక్టర్ వివరించారు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలు చేపట్టడం, చిన్నచిన్న చెక్ డ్యామ్లు నిర్మించడం, వర్షపు నీటిని నిల్వచేసే ఫార్మ్ పాండ్ల నిర్మాణాలు చేపట్టి భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సీఎంకు వివరించారు. ఇరిగేషన్ వనరులు పరిమితంగా వున్న కారణంగా జిల్లాలో తాగునీరు మరియు సాగు నీటి అవసరాలకు అధికంగా బోర్వెల్స్పై ఆధార పడుతున్నామన్నారు. అయితే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా వెళుతున్న నీటి ప్రవాహాల వల్ల కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయి మెరుగుపడుతున్నట్లు కలెక్టర్ సీఎంకు నివేదించారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుమాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణఅందరి బాధ్యత జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూగర్భ జల పరిణామాల స్థాయి పెంపుదలకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా వర్షపు నీటిని నిల్వ చేయడానికి రైన్వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ప్రోత్సహించడం, చెరువుల్లో పూడికతీత పనులు, చెక్ డ్యామ్ లు, ఫారం పాండ్ల నిర్మాణాలనువిస్తృతంగాచేపట్టాలన్నారు. గ్రామ స్థాయిల్లోనీటిసంరక్షణకమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు అధికారులు, రైతులు, సాగునీటి వినియోగ దారుల సంఘాల సభ్యులు కలసికట్టుగా నీటి వనరులను ఆదా చేస్తే భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చని సీఎం ఆదేశించారు.

# ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోండి : నిధులు మంజూరు చేస్తాం

## మండల స్పెషల్ ఆఫీసర్ శివ నారాయణ



**చిట్వేలి, మేజర్న్యూస్** : ఇండ్లను పూర్తి చేసుకొని ప్రభుత్వం అందించే విధానం ప్రకారం త్వరత గతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు మండల స్పెషల్ ఆఫీసర్ శివ నారాయణ స్పష్టం చేశారు. గురువారం, మండలంలోని చిట్వేలి హరిజనవాడ, గట్టుమీద పల్లె ,లేఅవుట్ హౌసింగ్ ఏఈ సుధాకర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరతగతిన గృహాలు పూర్తి చేయాలని తెలిపారు. ఎస్సీ, బీసీలకు 50,000 ఎస్టీలకు 75000 రూపాయలు అదనంగా మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని త్వరతగతిన గృహాలను పూర్తి చేయాలని గృహ నిర్మాణాలు చేపట్టిన యజమానులకు ఆయన తెలియజేశారు. నిర్మాణం చేపట్టిన యజమానులతో మాట మంతి జరిపారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో సహకరిస్తామని లబ్ధిదారులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నవ్య, లక్ష్మీదేవి, నరేష్, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితుల్లో మహిళలకు శక్తియాప్ రక్షణ కవచం

## – బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు






**మదనపల్లె,మేజర్న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్థానిక పోలీసు శక్తిటీం సభ్యులు కళాశాలకు విచ్చేసి విద్యార్థినీ,విద్యార్థులకు వివిధ రకాల నేరమయ ప్రమాదాల నుండి ఎలా రక్షణ పొందాలో అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోక్సో చట్టం,సైబర్ నేరాలు,మత్తుపదార్థాలకు సంబంధించిన వివిధ అంశాలనువివరించిచెప్పారు. చివరగాస్థానికపోలీసులు నిర్వహిస్తున్న శక్తియాప్ విద్యార్థుల ఫోన్లలో డౌన్లోడ్ చేయించి,దాని వినియోగాన్ని గురించి వివరంగా చెప్పారు. శక్తియాప్ వినియోగించుకుని ఎలాంటి రక్షణ పొంద వచ్చునో క్షుణ్ణంగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్జి.శ్రీదేవి,శక్తిటీంఎస్ఐఎస్.గాయత్రిమాట్లాడుతూ విద్యార్థినులు ఆపద సమయాల్లో శక్తియాపుని సద్వినియోగం చేసుకుని ప్రమాదాల నుండి రక్షణపొందాలనిపిలుపునిచ్చారు. కానిస్టేబుల్మునికుమార్నాయక్ మాట్లాడుతూవిద్యార్థినీ, విద్యార్థులుతమ ఫోనులోనేకాకుండాతమతల్లిదండ్రులు,బంధుమిత్రులఫోన్లలోకూడాశక్తియాప్ డౌన్లోడ్ చేయించి దాని ఉపయోగాలు వివరించిచెప్పాలనికోరారు. శక్తిటీంసభ్యులైనహెడ్కానిస్టేబుల్ రంగస్వామి, కానిస్టేబుల్ మణికంఠ,ఉమెన్కానిస్టేబుల్స్శశికళ,వీణా కుమారి, అధ్యా పక సంఘం రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్యం.రాఘవరెడ్డి,కళాశాలఅధ్యాపకు లైన డాక్టర్ శైలజ, డాక్టర్డి.శ్రీనివాసులుడాక్టర్ జి.చిన్నారెడ్డి, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఉదయం వైస్సార్సీపీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి పుష్పగుచం అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసినవైస్సార్సీపీరాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# తాళ్లపాక గ్రామ ముద్దు బిడ్డ కళా బంధు డాక్టర్ బాలరాజు కృష్ణంరాజు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** తాళ్లపాక గ్రామంలో తాళ్లపాకగ్రామముద్దుబిడ్డకళాబందుడాక్టర్ బాలరాజు కృష్ణంరాజు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి అనంతరం సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమాధ్యక్షులుగా వై సురేష్ రాజు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు, జనసేన జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరాజు ,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, ప్రముఖ న్యాయవాది క్షత్రియ సంఘం అధ్యక్షులు శరత్ కుమార్ రాజు క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రాజు మాట్లాడుతూ తాళ్లపాకకు గుర్తింపు కోసం ఎంతో కృషి చేసినటువంటి వ్యక్తిని అటువంటి వ్యక్తి గుర్తుగా రాజంపేటలో వారి పేరు మీద ఒక ఆడిటోరియం నిర్మించాలని లేదా వారి పేరు మీద స్కాలర్షిప్ రాష్ట్ర స్థాయిలో చేయాలని వారు తాలపాక గ్రామానికి కాకుండా సాహిత్యానికి కలలుకూడాఎంతోసేవచేశారనిజాతీయ సాంస్కృతిక రాయబారిగా వారు పని చేస్తారని ఇటువంటి గొప్ప వ్యక్తి మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గొప్ప గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు స్థానిక తాళ్లపాక ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మూర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ బిజెపి నాయకులు కృష్ణ యాదవ్ చంగల్ రాజు సుబ్బారావు షబ్బీర్ అహ్మద్హిమగిరియాదవ్వినోద్ కుమార్ కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు కోడూరు వీరాంజనేయులు రాజు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లె టూటౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజారెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లె రెండవ పట్టణ సిఐగా రాజారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రామచంద్ర బదిలీపై వెళ్లడంతో సాధారణబదిలీలల్లోభాగంగా అన్నమయ్య జిల్లా,రాయచోటిలోని ఎస్.బి–3లో సిఐగా ఉంటున్న రాజారెడ్డి ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మదనపల్లెలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా నేరాల నియంత్రణపై దృష్టిసారించి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. రాత్రుల్లో గస్తీలను ముమ్మరం చేసి చోరీలను అరికడుతామన్నారు. ప్రజలు సైతం పోలీసులకు సహకరిస్తూ తమ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్నా,అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యం గెలిచింది

జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో అరాచకాలను ప్రజలు తిలోధకం ఇచ్చి 2024 ఎన్నికల లో అద్భుతమైన తీర్పు కూటమికి కట్టబెట్టారనీ, అదే పరంపర జడ్పీటీసీ ఉప ఎన్నికలలో కొనసాగిస్తూ కూటమి అభ్యర్థులకు ప్రజలువిజయం అందించారని జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారీ శివప్రసాద్‌తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్నాయి కాబట్టి మరోసారి కూటమికి ప్రజలు బ్రహ్మరధం పట్టారు. అదే విధంగా ఇకనైనావైసీపీ నాయకులు బుద్ధితెచ్చుకోవాలి అని ఆయన హితావు పలికారు.

## బైకు ఢీకొన్న కారు






**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని కొత్త బోయినపల్లి వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది.రోడ్డు పక్కన నడుచు కుంటూ వెళుతున్న ఇద్దరు యువకులను కారు ఢీకొంది.ఈ ఘటనలో రాయచోటి సంబేపల్లికి దేవేంద్ర (23) అనే యువకుడు మృతి చెందగా,తాడిపత్రికి చెందిన యశ్వంత్ కుమార్(23) అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడికి తండ్రి లేకపోగా తల్లి అన్ని చూసుకుంటూ బీటెక్ చదివిస్తున్నట్టు చేతికి వచ్చిన కుమారుడు కానరాని లోకానికి వెళ్లాడని తెలియడంతో హాస్పిటల్ వద్ద ఆమె రోదనలు మిన్నంటాయి. బాధితులు అన్నమాచార్య యూనివర్సిటీలో బీటెక్ చదువుతూ, క్యాంటీన్లో పార్ట్ టైం జాబ్ చేస్తున్న బాధిత యువకులు, విధులు ముగించుకొని రూమ్ కు వెళు తుండగా ఈ ఘటన జరిగింది. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రూరల్ పోలీసులు ప్రమాదానికి కారణమైన కారణాలు కారును అదుపులోకి తీసుకొని రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బికెయయు కార్యదర్శి జయరామయ్య కుమార్తె వివాహానికి హాజరైన పండుగోల మణి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** గురువారం తెల్లవారుజామున రాజంపేట జికెఎస్ఆర్ కళ్యాణం మండపంలో జరిగిన నా స్నేహితుడు అయిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజ వర్గ కార్యదర్శి కామ్రేడ్ జయరామయ్య సతీమణి మంజుల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోల మణి, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తోపు క్రిష్టప్ప, రైల్వే కోడూరునియోజవర్గసహాయకార్యదర్శికామ్రేడ్ఎంవెంకటరమణ, ఓబులవారి పల్లి మండల నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సూపర్ సక్సెస్

సీఎం చంద్రబాబు,ఎమ్మెల్యే జహ చిత్రపటాలకు పాలాభిషేకం - టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం హర్షం





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సూపర్ సక్సెస్ కావడంతో మదనపల్లి పట్టణం, నీరుగట్టు వారిపల్లిలోని 34,35వ వార్డులలో టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషాల చిత్రపటాలకు పాలాభిషేకంచేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,అన్న క్యాంటీన్లు,సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, చేనేత కార్మికులకు 200 యూనిట్లు,పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్లు,ముడిసరుకు కొను గోలుకు 25,000, థ్రిఫ్ట్ ఫండ్ 5000 కోట్లు తదితరసంక్షేమపథకాలుచేనేతకార్మికులకు అందించడం రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమని కొనియాడారు. కుల,మత,రాజ కీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు వెలుగులు నింపుతున్నా మన్నారు.అదేవిధంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు చుకొని వార్డు ప్రజలతో కలిసి త్రివర్ణ పతాకాలను చేత పట్టుకొని తిరంగా ర్యాలీ నిర్వహించారు. దేశ స్వాతంత్రంకోసంప్రాణాలర్పించిన సమరయోధులు ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని,ఈ వేడుకల్లో ప్రజలంతాభాగస్వాములైదేశభక్తినిచాటాలని ఆయ నపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో భాగ్యలక్ష్మీ, బొమ్మిశెట్టిసురేంద్ర,డి.రమేష్‌రెడ్డి, సురేష్,ఆదినారాయణ, ద్వారకనాథ్,గురునాథ్, కృష్ణమూర్తి,భాస్కర్, గణేష్,అరుణ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం చంద్రబాబు,కూటమి సర్కార్

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హర్షం - మదనపల్లెలో 150 ట్రాక్టర్లతో భారీ ప్రదర్శన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు మదనపల్లి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గురువారం అన్నదాత సుఖీభవ పథకం విజయోత్సవ ట్రాక్టర్ల ర్యాలీని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ వద్దకు చేరుకొని అక్కడ నుండి సిటియం రోడ్డు,టౌన్ బ్యాంకు సర్కిల్,బెంగుళూరు బస్టాండ్,కదిరి రోడ్డు, మార్కెట్ యార్డు వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం చంద్రబాబు,కూటమి ప్రభుత్వం మాత్రమేనని ప్రకటించారు.ఇప్పటికే రైతులకు ఖరీఫ్ పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిందని చెప్పారు.అంతే కాకుండా వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి బిందు,తుంపర్ల వ్యవసాయాన్ని రైతులకి అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకు మాత్రమే దక్కిందన్నారు. అలాగే పాడి రైతాంగానికి వర్మ్ షెడ్లు అందించడంతోపాటు వ్యవసాయంలో యాంత్రికరణ పనిముట్లను సబ్సిడీ ధరలతో అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రభుత్వం 11కోట్లు రూపాయలు రైతులకు అందించడం జరిగిందన్నారు.ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలను దత్తత తీసుకుని బాధ్యతగా పనిచేస్తోందని పేర్కొన్నారు.పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో వచ్చిన ఫలితాలే రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లోను పునరావృతం అవుతాయిని ప్రకటించారు.వైసీపీకి జడ్పిటిసి ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతయ్యాయిని ఏద్దేవా చేశారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రైతుల పక్షపాతిగా అన్న దాత సుఖీభవ ర్యాలీలో పాల్గొనిజయప్రదంచేసిన అన్నదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అన్నదాతలు పాల్గొన్నారు.



# రాష్ట్ర జంగం కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన చంద్రశేఖర్‌కు సన్మానం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపునిస్తూ వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించింది ఈ మేరకు 31 మందితో కూడిన జాబితాను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది సామాజిక సమీకరణాలను పెద్దపీట వేస్తూ ఈ నియామకాలు చేపట్టింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు కలికిరి మండలం కొటాల గ్రామానికి చెందిన నల్లారి కుటుంబ వీర విధేయతగా ఉన్న వాసునూరి చంద్రశేఖర్ కు రాష్ట్ర జంగం సంక్షేమం, మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గానియమించడం జరిగింది.ఈ సందర్భంగా కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు మహిళలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ అధ్యక్షతన పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీసు ఎదురుగా ఓ మీడియా కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా %వీఖ% పీలేరు ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు సహకార సంఘం అధ్యక్షులు యల్లెల రెడ్డప్ప రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర జంగం కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ జంగం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియామకానికి సహాయ సహకారాలు అందించి శాయశక్తుల కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు మంత్రి నారా లోకేష్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జంగం సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా తనవంతు కృషి చేస్తామని అన్నారు.ఎన్ఎంయు పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు, సింగల్ విండో చైర్మన్ యల్లెల రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతం, కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన చంద్రశేఖర్ కు రాష్ట్ర జంగం కార్పొరేషన్ వరించడం సంతోషంగా ఉందనికొనియాడారు.ఈకార్యక్రమంలో గుట్టపాలెం మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి పీలేరు మాజీ ఉప సర్పంచ్ మొహమ్మద్ పీర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు లక్ష్మీకాంతమ్మ, వనిత, మీనా చంద్రలేఖ,షమ, టిఎన్ఎస్ఎఫ్ ముబారక్, రెడ్డి భాషా,ఫైరోజ్, కొటాల శివ ఖాజా, అర్షద్, ఎన్టీఆర్ నఫీజ్, సలీం, ఇర్షాద్, ఖలీద్, నాగేంద్ర, బాల, బాబు అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవం



– ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యం వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి – నిమనపల్లి రోడ్డులోని వశిష్ట పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ వళ్ళీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి దేవస్థానంలోఈనెల16నజరిగే ఆడికృత్తిక మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రమణ్యం కోరారు.ఈ మేరకు ఆలయం వద్ద ధర్మకర్తలు అనురాధ,సుబ్రహ్మణ్యం ఆడికృత్తిక మహోత్సవాలను విజయవంతం చేయాలని మదనపల్లి పరిసర ప్రాంత ప్రజలు,భక్తులకు విన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడి కృత్తిక రోజున సుబ్రహ్మణ్యస్వామిని పూజించి,ఆరాధిస్తే ఎంతో మంచి జరుగుతుందని చెప్పారు.ఆరోజున ఆలయం వద్ద పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు, భక్తులు మోసే కావళ్ళు,భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్ర మాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆడి కృత్తికను పురష్కరించుకొని 15న సాయంత్రం 5.30 గంటలకు గణపతి హోమం,నవగ్రహ శాంతి,పరివార దేవతలహోమం,లక్ష్మీ హోమం (కళ్యాణం), సంతానవేణుగోపాలస్వామి హోమం (సంతానానికి) రాత్రి 9 గంటలకు అల్పాహార సౌకర్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెండు రోజులపాటు శ్రీ వళ్ళీదేవస్థానసమేతసుబ్రమణ్య స్వామి ఆలయంలో విశేషంగా పూజా కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు రాచపల్లి అనురాధ,సుబ్రహ్మణ్యస్వామి తెలిపారు.పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించినట్లు తెలియజేశారు. అదేవిధంగాఈ పూజాకార్యక్రమాలకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

**స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి - 79వ స్వాతంత్ర్య దినోత్సవశుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్యపు సమరయోధుల అడుగుజాడల్లో ప్రతిఒక్కరమూనడచి దేశాభివృద్ధికి కృషి చేద్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డిపిలుపునిచ్చారు.వీరుల ప్రాణ త్యాగాల తో నిర్మించబడిన మన భారత దేశం మహో జ్వలంగా ఎదగాలనిఆయన ఆకాంక్షించారు. అన్నమయ్యజిల్లాకేంద్రమైన రాయ చోటిలో వరుస గా నాల్గవ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగు చుండడం హర్షదాయకమన్నారు. రాయ చోటిపట్టణంలో తక్కువ కాలంలోనే పోలీసు పరేడ్ గ్రౌండ్,తదితరఅభివృద్ధి కార్యక్రమా లు రూపు దిద్దుకుని, స్వాతంత్ర్య వేడుకలుచక్కగానిర్వహించాలన్నతన కలకొనసాగుతుండడం చాలా సంతోషదాయక మన్నారు. స్వాతంత్ర్య ఫలాలుఅందరికీ దక్కి,సామాజిక పరంగానూ, విద్యాపరంగానుఅభివృద్ధిచెందాలనిఆయనఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరా జ్యం కోసం గత జగన్ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో తీసుకు వచ్చిందన్నారు. నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు:ఎర్రతోట్టి ఆంజనేయులు కుమారుడు వివాహం నిన్నటి రోజున కాళహస్తిలో జరగగా అనివార్యకారణాలతో హాజరుకాలేకపోవడంతోమధ్యాహ్నంకోడూరుపట్టణంవడ్డిపల్లి నందు స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులు.మాజీమార్కెట్‌యార్డ్‌చైర్మన్‌సుబ్బరామరాజు, జిల్లా యువజనవిభాగంఅధ్యక్షులుశివారెడ్డి, ముజీబ్ ,సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్క భారతీయ పౌరుడు జాతీయ సమగ్రత ,జాతీయ ఐక్యత చాటుకునే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని అందరిలో భారతదేశస్వాతంత్రోద్యమస్ఫూర్తినినింపడమేఉద్దేశమనిఎంపీడీవో రామచంద్ర తెలిపారు.గురువారంఅజాది కా అమృత్ మహోత్సవ్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భాగంగా సంబేపల్లి మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు అధికారులతో కలిసి బైక్ ర్యాలీచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 ప్రతి కార్యాలయంపై జెండా ఎగరవేయాలని తెలియజేశారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని జరుపుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసిజండావందనకార్యక్రమంచేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుమండలపరిషత్‌సిబ్బందిపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25 శాతం ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

– మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లతో ఉచిత విద్యకు మంచి అవకాశం కల్పిస్తోందని,ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య,చక్కటి బోధన,పాఠాలు అర్థం అయ్యేవరకు బోధన,ఉత్తమ ఫలితాలు 25 శాతం ఉచిత ప్రవేశాలతో సాధ్యమన్నారు.ఈ నెల 12 నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రైవేటు పాఠ శాలలలో ప్రవేశాలకు ఒకటో తరగతిలో ప్రవేశాలకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని మండలంలోని నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు ఎంపీపీ ఆవుల నాగ శ్రీలక్ష్మి కొన్ని అనివార్య కారణాల వల్ల రాకపోవడంతో ఎంపీటీసీ సభ్యులు హాజరు కాలేదు దీంతో సమావేశం నేటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం కి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో వన్ బై ఫోర్త్ సభ్యులు హాజరు కాకపోతే సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేయడం జరుగుతుంది తెలిపారు మరసటి రోజు కూడా సభ్యులు హాజరు కాకపోతే అనంతరం మళ్లీ సమావేశం తేదీని ఖరారు చేసి నిర్ణయించడం జరుగుతుందని తెలియజేశారు. గురువారం సమావేశానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరయ్యారు.




## స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాంసం దుకాణాలు మూసివేయాలి



ముస్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు

**రాజంపేట మేజర్‌న్యూస్:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాజంపేట పురపాలక సంఘం నందు కబేళాలు, అన్ని మాంసపు దుకాణాలు మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులుకోరారు.ఎక్కడ జంతువులనువధించరాదని,హోటల్స్‌రెస్టారెంట్లనందుమాంసం అమ్మ రాదని సూచించారు.ఈనియమంఅతిక్రమించడంచట్టరీత్య నేరమని అన్నారు. ఈ నియమం అతిక్రమించిన వారికి జరిమానా విధించి, లైసెన్సు రద్దు చేస్తామన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ పథకాన్ని ఎగురవేయాలి

డీఎల్‌పిఓ మస్తాన్ వల్లి



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్‌పంచాయతీ నందు డిఎల్‌పిఓ మస్తాన్ వల్లి, ఎంపిడిఓ రాధాకృష్ణ , డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ లు కలసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపైర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రతి ఇంటి పైన త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచి వాలయం సిబ్బంది , పంచా యతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తుర్రా వారి కళ్యాణ మహోత్సవంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండలం, చెర్లోపల్లె, గ్రామవాస్తవ్యులుతుర్రాఈశ్వరయ్యనాయుడు,శ్రీమతి చిన్నక్క ,గార్ల కుమారుడు శివకుమార్ మరియు వాసవి , కళ్యాణానికి చెర్లోపల్లె లోని వారి స్వగృహము నందు గురువారం, నిర్వహించబడింది.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి , రాజు కుంట సర్పంచ్ టిడిపి నాయకులు గుత్తి నరసింహ, ఎంపీటీసీ నాగార్జున,అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు.



# వివాహిత బలవన్మరణం



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలోనీ పట్టి ప్రత్యూష (23) అనే వివాహిత గురువారం ఉరివేసుకొని బల వన్మరణం చెందింది.ప్రత్యూష కు రైల్వే కోడూరు లక్ష్మీగారిపల్లి లో గత ఏడాది వివాహం జరిగింది. భర్త,అత్తా, మామతో గొడవ పడి 15 రోజుల క్రితం పుట్టింటికి వచ్చిన ప్రత్యూష, గురువారం ఫోన్లో గొడవ పడి క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంది. మృతు రాలికి మూడు సంవత్సరాల పాప కూడా ఉంది. నందలూరు పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉల్లాసంగా....ఉత్సాహంగా రాజు హై స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం లోని రాజు హై స్కూల్ కు సంబందించిన రెండు బ్రాంచ్ లలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఆ పాఠశాల సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు,హెచ్ఎంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలతో అలరించారు.ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఆద్యంతం ఉల్లాసంగా పాల్గొన్నారు. అనేక మంది విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలో చేసిన సందడి చూసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే సీఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెచ్ఎం మోహన్ రెడ్డి కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. తొలుత శ్రీకృష్ణుడు చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్-2 ప్రిన్సిపాల్ బాలగంగాధర్ నాయుడు, ఏఓ మల్లారెడ్డి, ఇంచార్జ్ హబీబ్, లోయర్ సెక్షన్ ఇంచార్జీ గుర్రంకొండ కృష్ణవేణి, సోనీ ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్శిటికీ ఐ.ఎస్.టి.ఈ బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల అవార్డు

### అవార్డును అందుకున్న ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి - అట్టహాసంగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లో గల మిట్స్ కళాశాల నందు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్,ఆంధ్ర ప్రదేశ్ వారు (ఐ.ఎస్.టి.ఈ,ఏపీ) - 2024 సంవత్సరానికిగాను మిట్స్ కళాశాలకు బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల అవార్డును ప్రదానం చేశారు.గురువారం యూనివర్సిటీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,జే.ఎన్.టి.యు అనంతపూర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగాయూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ మా కళాశాలను - 2024సంవత్సరానికిగాను ఈ అవార్డును ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు,వైస్ ఛాన్సలర్, జే.ఎన్.టి.యు అనంతపూర్,డాక్టర్ ప్రతాపసింహ్ కాకాసాహెబ్ దేశాయ్, ప్రెసిడెంట్, ఐ.ఎస్.టి.ఈ,న్యూ ఢిల్లీ,ప్రొఫెసర్ జి.రంగ జనార్దన్,చైర్మన్, ఐ.ఎస్.టి.ఈ,ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి,సెక్రటరీ, ఐ.ఎస్.టి.ఈ,ఆంధ్ర ప్రదేశ్,డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు,ప్రొఫెసర్ టి.ఎస్.ఎస్ బాలాజీ, డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి,నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్,ఐ.ఎస్.టి.ఈ పాల్గొన్నారు.అనంతరం ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు మాట్లాడుతూ సాంకేతిక విద్యా రంగంలో ఐ.ఎస్.టి.ఈ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ,సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తులో టెక్నాలజీ అభివృద్ధి,సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఎస్ టిఈ పాత్ర స్పూర్తిదాయక మని, విద్యార్థులకు వారి జ్ఞానం,నైపుణ్యాలు మరియు నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుం దన్నారు.నూతన సాంకేతిక అభివృద్ధిలో క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తుందని,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సాంకేతికతను రూపొందించడానికి ప్రోత్సాహకాలు అందిస్తున్నదని తెలియజేశారు.వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఐ.ఎస్.టి.ఈ అవార్డులు అందజేశారు.ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, ఛాన్సలర్, సెంటురియాన్ యూనివర్సిటీ అఫ్ టెక్నాలజీ అండ్ మేనెజ్మెంటుకు బెస్ట్ లైఫ్ టైం అచివ్మెంట్ అవార్డు ఫర్ బెస్ట్ ఇంజనీరింగ్ ఎడ్యుకేటర్ అవార్డును అందిచారు.ఇందులో భాగంగా మిట్స్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఛాన్సుల్లర్ మరియు ఫౌండర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సుల్లర్ ఎన్.ద్వారకానాథ్,విభాగాధిపతులు,ఐ.ఎస్.టిఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.శ్రీ దివ్య,అధ్యాపకులు ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# విశ్వం కళాశాలలో కెరీర్ డెవలప్మెంట్ అంశంపై అవగాహన సదస్సు




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన బి.టెక్ విద్యార్థులకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్య కెరీర్ డెవలప్మెంట్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముందుగా ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నందు కల వివిధ రకాల సాఫ్ట్వేర్ ప్రోగ్రామింగ్ వాటిలో ఏవిధంగా నైపుణ్యం పెంపొందించుకోవాలో వివరంగా విద్యార్థులకు వివరించాడు.తరువాత డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.తిమ్మయ్య డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్,సివిల్ ఇంజనీరింగ్ నందు గల గవర్నమెంట్ సెక్టార్ మరియు ప్రైవేట్ సెక్టార్ నందు కల ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు తెలియజేశారు.డీన్ పబ్లిక్ రిలేషన్స్ ప్రొఫెసర్ పూజారి అంజప్ప డిపార్ట్మెంట్ ఆఫ్ ఈఈఈ నందు గల ఉద్యోగ అవకాశాలు ఇంజనీరింగ్ చదివితే జీవితం ఏవిధంగా మంచి ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చును కళ్లకు కట్టినట్టు వివరించారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా విద్యార్థులను మోటివేట్ చేస్తూ సమాజంలో అవసరమయ్యే నైపుణ్యలను అందిపుచ్చుకోవాలనితరగతి గదిలో బోధనా ప్రక్రియ ద్వారా తెలివితేటల స్థాయిని పెంచుకోవాలని విద్యార్థులకు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర క్రమశిక్షణతోపాటు కృషి పట్టుదల పెంచుకోవాలి మరియు బి.టెక్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా,డాక్టర్ సిహెచ్ కళ్యాణి,విభాగ అధిపతులు,అధ్యాపకులు మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



# పులివెందుల ప్రజలకు ఒక్కరోజు ముందే స్వతంత్రం వచ్చింది

### తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉపఎన్నికలో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించిందని పులివెందుల ప్రజలకు ఒక్కరోజు ముందే స్వతంత్రం వచ్చిందనిఅన్నారు.ఈసందర్భంగాకేక్ కట్ చేసి పులివెందులలో ఘనవిజయం సాధించిన మారెడ్డి లతారెడ్డికి మరియు ఒంటిమిట్టలో ఘనవిజయం సాధించిన ముద్దు కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు.ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే 30ఏళ్ల నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. జగన్ ఇలాకాలో వైసీపీ కి డిపాజిట్ కూడా ఇవ్వకుండా ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తులసీదర్ నాయుడు, సురేష్,కె.వి.రమణ,సుబ్బి నాయుడు, శంకర్ రెడ్డి, నరసింహులు, కట్ట హరినాథ్,ఫజ్జులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని చెరువుల అభివృద్ధికే ప్రాధాన్యత

### పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కోటాల శివకుమార్



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె పెద్దేరు ప్రాజెక్ట్ తో పాటు మండలంలోని చెరువుల అభివృద్ధికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి సహకారంతో మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెరువుల సంఘం అధ్యక్షుడు పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్ తెలిపారు.గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్ డి ఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ సతీష్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో థామస్ రాజా, లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చెరువు సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులతో మాట్లాడుతూ మండలంలోని చెరువుల అధ్యక్షులు, సభ్యులు చెరువుల సమస్యలు, అభివృద్ధికి చేపట్టాల్సిన పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, చెరువు సంఘం అధ్యక్షులు రామలింగారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, జైహింద్ రెడ్డి, సిద్ధమల్ రెడ్డి, శివకుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా సాధన సమితి అత్యవసర సమావేశం

**రాజంపేట ,మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో గురువారంఅత్యవసరసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, సమావేశంలో జిల్లా సాధన కోసం ప్రభుత్వ దృష్టికి వివిధ మార్గంలో తీసుకెళ్లే విధంగా ప్రయత్నాలు చేయాలని తీర్మానం చేయడం జరిగింది,అలాగే భవిష్యత్ కార్యచరణ గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ వర్గాలకు చెందిన మేధావులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయవాదులు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం సంఘాలు హాజరయ్యారు.



# మున్సిపల్ ఖజానాకు గండికొడుతున్న పాలకవర్గం,ప్రభుత్వ అధికారులు

### మునిసిపల్ ఖజానాపైన రాజకీయ జోక్యం వద్దు – సిపిఐ నాయకుల హితవు




**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లి మున్సిపాలిటీలో డైలీ గేట్,వారపుసంత గేట్ టెండర్ల విషియంపై సిపిఐ నాయకులు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ మదనపల్లి మునిసిపల్ కార్యాలయంలో రోజువారీ గేట్,వారపుసంత గేట్ టెండర్లు రెండు నెలలపాటు ఇందుకు కౌన్సిల్ ఆమోదించలేదని,దీని వెనకున్న కారణాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. టెండర్లు ఆగిపోవడం వల్ల మున్సిపల్ ఖజానాకు రోజుకు 48 వేల రూపాయలు,వారపుసంతలో వారానికి రూ.లక్ష చొప్పున రెండు నెలలకుగాను దాదాపు 20 లక్షల రూపాయలు ఖజానాకు నష్టం జరిగిందన్నారు.ఖజానాకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం జరుగుతున్న సంబంధిత అధికారులు గాని,మున్సిపల్ కౌన్సిలర్లు,చైర్మన్,కమిషనర్ ఎందుకు సైలెంటుగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు.గత రెండు నెలలుగా సచివాలయం అధికారుల నుండి గేట్లు వసూలు చేయిస్తూ ఉండడంతో వారు కేవలం రోజుకి నాలుగు నుండి పదివేల రూపాయలలోపే ప్రభుత్వ ఖజానాల్లో జమ చేస్తున్నారని,మిగిలిన డబ్బులు ఎవరి జోబిలోకి వెళుతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. పాలకులు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈరోజు మున్సిపల్ ఖజానాకు గండి పడుతుందని, ఇప్పటికైనా ఉన్నత అధికారులు,మదనపల్లి సబ్ కలెక్టర్,జిల్లా కలెక్టర్ స్పందించి మదనపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్నటువంటి ఆర్థిక నష్టాలపైన సమగ్రమైన విచారణ జరిపించి ,రీటెండర్లకునోటీసు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ ఖజానాకు పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం జరుగుతుందని,దీనిని గుర్తించి వెంటనే సమస్య పరిష్కారంచేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఐఆధ్వర్యంలోపెద్దఎత్తునఆందోళన కార్యక్రమాలునిర్వహిస్తామనిఈ సందర్భంగా అధికారులను, పాలకవర్గాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐపట్టణకార్యదర్శి మాధవ్ కుమార్,నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఆధ్వర్యంలో డిపాజిట్ల భద్రత,సైబర్ నేరాలపై అవగాహన

### సీనియర్ సిటిజన్ల లావాదేవీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి – అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం అక్షయ ఫంక్షన్ హాల్‌లో ఎస్బిఐ మదనపల్లి మెయిన్ బ్రాంచి మేనేజర్ ఆధ్వర్యంలో డిపాజిట్లు, భద్రత, సైబర్ నేరాలపై బ్యాంకు ఖాతా దారులకు అవగాహన కార్యక్రమం జరిగింది.మదనపల్లె పట్టణం ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్, ఇతర బ్రాంచిలు సంయుక్తంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఎస్బిఐ ఖాతా దారుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా పొదుపు ఖాతాలు, బీమా పాలసీ,సైబర్ నేరాలు,స్థిరమైన డిపాజిట్లు మొదలైన వాటికి సంబంధించి ఖాతా దారులను చైతన్య పర్చడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకు ఖాతా దారులభద్రత, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవగాహనాకల్పిం చడంతోపాటు సీనియర్‌సిటిజన్లు బ్యాంకు అందించే ప్రయోజనాలు వివరించడంపట్లసంతోషాన్ని వ్యక్తం చేశారు. బ్యాంకులో సీనియర్ సిటిజన్స్ వయో భారాన్ని దృష్టిలో పెట్టుకొని వారి లావాదేవీలు నిర్వహణలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలనికోరారు.అలాగేప్రభుత్వ,ప్రయివేటు ఉద్యోగులు, వ్యాపారులు, విశ్రాంత ఉద్యోగులకు బ్యాంకు సేవలు,ప్రయో జనాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిననిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గోవర్ధనగిరిలో రేపు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### – ఉదయం నుండి పెద్దఎత్తున అన్నదాన వితరణ,ఉట్టి కొట్టే కార్యక్రమం – ఆలయ కమిటీ అధ్యక్షులు గురుశంకర్ వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా ,మదనపల్లి పట్టణం,అనపగుట్ట నందు గల గోవర్ధనగిరి శ్రీకృష్ణఆలయంలోశనివారం ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు గురు శంకర్,ఉపాధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి సురేష్,కోశాధికారి వెంకటయ్య,మహేష్,బాలు లు తెలిపారు.16వ తేది శనివారం మదనపల్లి పట్టణం అనపగుట్ట,గోవర్ధనగిరి శ్రీ కృష్ణ ఆలయం నందు ఉదయం 4 గంటలకు శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత శ్రీకృష్ణ పరమాత్మునికి అభిషేకము పూజలు,అర్చన కార్య క్రమాలు,8 గంటల నుండి స్వామి వారి దర్శనం,10 గంటలకు శ్రీ రుక్మిణి,సత్యనామ సమేత శ్రీకృష్ణపరమాత్మునికికళ్యాణోత్సవము,12 గంటలకు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని ప్రకటించారు.3-30 గంటలకు స్వామివారి స్వపనోత్సవము,4 గంటలకు వసంతోత్సవము కన్నులపండుగగాజరుగుతుందని ప్రకటించారు .కావున భక్తాదులు ఆలయానికి విచ్చేసి శ్రీ స్వామిని దర్శించితీర్థప్రసాదములు స్వీకరించి,కృపాకటాక్షానికి పాత్రులు కావడంతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జయప్రదం చేయవలససిందిగా కోరారు. అదేవిధంగా ఉదయం 10 గంటల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించబడునని వెల్లడించారు.కావున పుర ప్రజలు,భక్తులు,పరిసర ప్రాంతాల్లోని ప్రజలు స్వామి వారిని దర్శించి,అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.